బాల్యానికి చిరుతిళ్ళు ముప్పు..!

- నాణ్యతలేని ఆహారపదార్థాలు
- ఆకట్టుకేనే ప్యాకింగ్‌ల గోల్‌మాల్
- చిన్నారుల ఆరోగ్యాలతో చెలగాటం...

విశాలాంధ్ర-నర్సీపట్నం రూరల్ : చిన్నారులు చిరుతిళ్ళు కావాలని మారాం చేస్తే చాలు పదో పరకో చేతిలో పెట్టి కొనుక్కొమ్చుకో అంటూ తల్లిదండ్రులు పంపిస్తుంటారు. అయితే ఇది తర్వాత రోజుల్లో ఆ చిన్నారిని అనారోగ్యం పాలు చేస్తుందనే చిన్నపాటి విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించడం లేదు. కల్తీ ఆహార పదార్థాలు ఊపందుకున్న నేటి రోజుల్లో ఏది అసలైనది ఏది, నకిలీది అని గుర్తిం చలేని విధంగా ఆకర్షణీయమైన ప్యాకింగ్ లతో చిన్నారులనే కాదు పెద్దలను కూడా బురిడీ కొట్టిస్తున్నారు. బయట దుకాణాల్లో కొన్ని నాణ్యతలేని కలుషిత తినుబండారాలలో పిండి పదార్థాలు, కొవ్వు పదార్థాలు ఉండడంవల్ల గుండె సంబంధిత వ్యాధులు, ఎలర్జీ, స్థూలకాయం, మలబద్ధకం తదితర వ్యాధులు భవిష్యత్తు లో చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు అధికంగా ఉన్నాయి. నిషేధిత రంగులు రసాయనాలను విచ్చలవిడిగా వాడుతున్నారని వాదనలు వినిపిస్తున్నాయి. వీటిని తిన్న చిన్నారులు తర్వాత రోజుల్లో తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ తరహా చిరుతిళ్లను కొనివ్వక పోవడమే మంచిదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. బయట దుకాణాల్లో నాసిరకం బిస్కెట్లు, చాక్లెట్లు, చిప్స్, నూడిల్స్ కాలం చెల్లిన బేకరీ ఉత్పత్తులు పిల్లలు ఆరోగ్యానికి హానికరం అని ఇవి తినడం వల్ల పిల్లలు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉంది. చిరుతిండ్లు తినే పిల్లలకు శ్వాసకోశ జీర్ణకోశ వ్యాధులతో పాటు దృష్టిలోపం కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తల్లిదండ్రులు వీలైనంత వరకు పిల్లలను చిరుతిళ్లకు దూరంగా ఉంచి ఇంట్లో తయారుచేసిన రుచికరమైన చిరుతిళ్ళు ఇవ్వడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

తనిఖీలు చేపట్టాలి...

పాఠశాలలు ఇతర ప్రాంతాల్లోని దుకాణాల్లో విక్రయిస్తున్న చిరుతిండ్ల పై అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలి. ఉత్పత్తిదారులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నది లేనిది గుర్తించి చర్యలు తీసుకోవాలి. లేకుంటే చిరుతిండ్లతో చిన్నారులు అనారోగ్యానికి పాలవ్వక తప్పదు.

పిల్లల ఆరోగ్యానికి ప్రమాదం..



డాక్టర్. పి లక్ష్మీకాంత్ ఎం.డి, చిన్నపిల్లల వైద్య నిపుణులు, నర్సీపట్నం

పిల్లలు మారం చేస్తున్నారని నకిలీ చిరుతిళ్లు కొనిస్తే ఎలా, చేతులారా పిల్లల ఆరోగ్యం చెడ కొడ తారా బయట దొరికే చిరుతిళు ఏది అసలైనది ఏది నకిలీది తేల్చడం చాలా కష్టంగా ఉంది. పిల్లలకు ఇంట్లో తయారుచేసిన రుచికరమైన చిరుతిండ్లను ఇవ్వండి. బయట దుకాణాల్లో కొన్ని నాణ్యతలేని కలుషిత ఆహార పదార్థాలలో పిండి పదార్థాలు, కొవ్వు పదార్థాలు అధికంగా ఉండడం వల్ల చిరుతిండ్లు తిన్న పిల్లలకు భవిష్యత్తులో స్థూలకాయ, దురదలు, మలబద్ధకం వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఇటీవల పిల్లల ఎత్తువృద్ధితో నులిపురుగు బెడద, విరోచనాలు, జ్వరాలు,దగ్గు అధికంగా కనిపిస్తున్నాయి. వీటన్నిటికీ నాసిరకమైన చిరుతిళ్లే కారణం పిల్లలకు చిరుతిళ్లకు దూరంగా ఉంచి వారి ఆరోగ్యాన్ని కాపాడండి.

తుఫాన్ హెచ్చరిక.. : ఎమ్మెల్యే విజయ్ కుమార్..!

విశాలాంధ్ర-యలమంచిలి: అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సుందరపు విజయ్‌కుమార్, పిలుపునిచ్చారు,అనకాపల్లి జిల్లాలో రేపు 27నుంచి 29 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేయడంతో ప్రాణ ఆస్తి నష్టాలు తలెత్తకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ రంగం ముందస్తు చర్యలు చేపడుతున్నారు, ముఖ్యంగా 28వ తేది అర్ధరాత్రి లేదా 29వ తేది తెల్లరు జామున తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు, కావున ముఖ్యమైన సమాచారం, యలమంచిలి నియోజకవర్గ ప్రజలు, రాబోయే రెండు రోజుల్లో తుఫాను ప్రభావం ఉంది కావున (27 నుండి 29 వరకు) మట్టి ఇల్లు, పూరి గుడెసెల్లో ఉండేవారు, చిన్న చిన్న వాగులు దాటడం, చెట్లు కింద ఉండడం, చేపల వేటగాని, వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకోవాలని కోరుతున్నారు, ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటికి వెళ్ళద్దని, అందరూ అప్రమత్తం గా ఉండాలని ఎటువంటి సమస్య వచ్చిన తెలియజేయాలని కోరుతున్నారు,

విద్యాసంస్థలకు మూడు రోజుల సెలవులు

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: బంగాళాఖాతం లో ఏర్పడిన మోంథా తుఫాను ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈనెల 27, 28, 29 తేదీలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్ తదితర విద్యాసంస్థలకు సెలవులు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్‌ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించి ఏ విద్యా సంస్థ అయినా తెరిస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తుఫాన్ తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే మాత్రమే బయటకు వెళ్లాలని ఆమె సూచించారు. సంబంధిత విద్యాశాఖాధికారులు, మండల తహసీల్దార్లు, విపత్తు నిర్వహణ సిబ్బంది పూర్తిస్థాయిలో. సిద్ధంగా ఉండాలా కలెక్టర్ ఆదేశించారు.

తుఫాన్ పై అప్రమత్తంగా ఉన్నాం

జిల్లా ప్రత్యేక అధికారి సీనియర్ ఐఏఎస్ అధికారి వినయ్‌చంద్

విశాలాంధ్ర-యస్ .రాయవరం : తుఫాన్ పై అప్రమత్తంగా ఉన్నామని అనకాపల్లి జిల్లా ప్రత్యేక అధికారి సీనియర్ ఐఏఎస్ వినయ్ చంద్ తెలిపారు .ఆదివారం సాయంత్రం తుఫాన్ ప్రభావిత ప్రాంతమైన ఎస్ .రాయవరం తాసిల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో సమావేశం నిర్వహించారు .తుఫాను వచ్చే సమయంలో తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడం జరుగుతుందని అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో అన్ని శాఖ అధికారులు అందుబాటులో ఉంచమన్నారు. 28వ తేదీ రాత్రి నుంచి తుఫాను ప్రభావం సంబంధించి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో గాలులు ప్రభావం ఉంటదని పేర్కొన్నారు. తహసిల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ కూడా అందుబాటులో ఉంచమన్నారు. ఈ సమావేశంలో నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ, మండల ప్రత్యేక అధికారి మనోరమ ,తహసీల్దార్ జె .రమేష్ బాబు ,ఎంపీడీవో మీనా కుమారి , పంచాయతీరాజ్ డిఈ కుమార్ రాజా, డిప్యూటీ ఎంపీడీవో బంగారు సత్యనారాయణ, ఏ ఈలు భాను, దుర్గా శంకర్ ,డిప్యూటీ తహసీల్దార్ నీరజ తదితరులు పాల్గొన్నారు .

మండల కేంద్రంలో కోటి సంతకాల సేకరణ

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గణేష్

విశాలాంధ్ర-నాతవరం : మండల కేంద్రం నాతవరంలో ఆదివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ పాల్గొని కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత మా ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలు ప్రభుత్వ విధానంలో నిర్వహించడానికి ముందుకు వచ్చామని, తద్వారా పేదలకు ఉచిత వైద్యం, పేద విద్యార్థులకు మెడికల్ విద్యలో ప్రాధాన్యత , అందరికీ అందుబాటులో వైద్యం ఉండాలని ఉద్దేశంతో మెడికల్ కాలేజీలను రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం చేసి త్వరితగతిన పేద ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు కృషి చేశామని, ఇప్పటి కూటమీ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పబ్లిక్ భాగస్వామ్యంలో నిర్వహించడానికి ముందుకు వచ్చిందని, దీని ద్వారా పేద విద్యార్థులకు పేదలకు వైద్యం సదుపాయాలు అందుబాటులో ఉండవని, ఈ పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని అందుకుగాను ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి, రాష్ట్ర గవర్నర్ కార్యాలయంకు పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, జడ్పిటిసి కాపారపు అప్పలనరస, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు బండారు నాయుడు, నాతవరం గ్రామ సర్పంచ్ గొలగాని రాణి ,మండల మేధావుల సంఘం నాయకుడు పైల పోతురాజు, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అధిక లోడులతో వెళ్తున్న రెండు లారీలపై జరిమానా

ఎస్సై పి.ప్రసాదరావు

విశాలాంధ్ర-మునగపాక: అనకాపల్లి-అచ్చుతాపురం రోడ్డులో నిబంధనల కు విరుద్ధంగా అధిక లోడుతో వెళుతున్న రెండు భారీ వాహనాలని గుర్తించి రూ.40,070/- జరిమానా విధించినట్లు ఎస్.ఐ పి.ప్రసాదరావు తెలిపారు.పూడిమడక రోడ్లో ఎటువంటి అనుమతులు లేకుండా భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తే చర్యలు తప్పవని ఎస్సై పి.ప్రసాదరావు హెచ్చరించారు.

వాడ్రాపల్లిలో ముగిసిన రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు



విశాలాంధ్ర-మునగపాక: మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో గౌరీ పరమేశ్వరుల ఉత్సవం,నాగులచవితి వేడుకల్లో భాగంగా జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మళ్ల వరహ నర్సింగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చెడుగులు పోటీలు హెరాహెరీగా సాగాయి.ఈ పోటీల్లో మొదటి ఐదు స్థానాల్లో వరుసగా వాడ్రాపల్లి,అచ్చుతాపురం, రాజాం, వాడ్రాపల్లి,నాగులాపల్లి జట్లు నిలిచి బహుమతులు అందుకున్నారు.ఈ విజేతలకు రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ,తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు,రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్ షీల్డులు,నగదు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆడారి బాలాజీ,మళ్ల శంకర్,మళ్ల శేషుబాబు,చిన్న రామ కోవెల యూత్ సంఘం మరియు కింగ్స్ కబాడీ జట్టు సభ్యులు,ఎర్ర వర ప్రసాద్,విల్లూరి సూరిబాబు,విల్లూరి ఆదిబాబు,భీమరశెట్టి హరి అప్పారావు, కీడాకారులు,క్రీడాభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

నాణ్యమైన మద్యమే అమ్మాలి

ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి

విశాలాంధ్ర-సబ్బవరం: రాష్ట్రంలో నాణ్యమైన మద్యం మాత్రమే అమ్మాలని ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని నియోజవర్గం టిడిపి పార్టీ ఇన్చార్జ్,ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి అన్నారు. ఈ మేరకు ఎక్సైజ్ అధికారులతో కలిసి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి పలు మద్యం షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం షాపులలో నకిలీ మద్యం అమ్మకాలు జరగకుండా గట్టి నిఘా ఉంచాలని అధికా రులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గండి ముత్యాల నాయుడు, పిఎసిఎస్ చైర్మన్ గండి దేముడు బాబు, టిడిపి నేతలు బొండా సత్యారావు, కోరాడ శ్రీనివాసరావు, పల్లా తాతారావు, బలిరెడ్డి అప్పారావు, లెక్కల అప్పలనాయుడు, ఆకుల గణేష్, గండి దేముడు బాబు పాల్గొన్నారు.

హోరా హోరీగా ముగిసిన రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కూటమి నేతలు

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో గౌరీపరమేశ్వరుల మహోత్సవం, నాగులచవితి సందర్భంగా యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ ఆశీస్సులతో రాష్ట్ర స్థాయి చెడుగడు పోటీలు జనసేన నాయకులు కొయిలాడ దశావతారం సహకారంతో వీరాంజనేయ యూత్ వారి ఆధ్వర్యంలో శతకం పట్టు వద్ద హోరా హోరీగా జరిగాయి.ఈ చెడుగుడు పోటీలకు ముఖ్య అథితులుగా యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు,జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురామ్,జనసేన పార్టీ నాయకులు సూరిశెట్టి అప్పలనాయుడు, మునగపాక గ్రామీణ యువజన మందిరం అధ్యక్షులు ఆడారి శ్రీకాంత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కొయిలాడ దశవతారం సేవలను కొనియాడారు.జనసేన నాయకులు కొయిలాడ దశావతారం సహకారంతో మరెన్నో ఇలాంటి కార్యక్రమాలు జరగాలని,గ్రామాభివృద్ధి దశవతారంతో సాధ్యమని అభినందించారు.హెరాహెరీగా జరిగిన ఈ పోటీల్లో గెలుపు పొందిన జట్టు వాడ్రాపల్లి (కెబిడి కింగ్స్)కి మొదటి బహుమతి కోయిలాడ దశవతారం,జంపపాలెం జట్టుకి రెండవ బహుమతి ఉత్సవకమిటీ చైర్మన్ మళ్ల సంజీవరావు,కుంచంగి జట్టుకి మూడవ బహుమతి కాండ్రేగుల నూకప్పారావు,అచ్యుత పురం జట్టుకి నాల్గవ బహుమతి సూరిశెట్టి శివ మరియు వాడ్రాపల్లి వీరాంజనేయ జట్టు కి ఐదవ బహుమతి మళ్ల జోగినాయుడు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ విల్లూరి అదిబాబు,ఆవకాలువ చైర్మన్ సూరిశెట్టి పరమశ్వరరావు,మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ కొయిలాడ రమణబాబు,బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు మళ్ల మల్లయ్యనాయుడు,జనసేన గ్రామశాఖ అధ్యక్షులు కాండ్రేగుల రాము,తెలుగుదేశం పార్టీ నాయకులు కొయిలాడ రమణబాబు,దాడి చిన్నారావు,సూరిశెట్టి రాము,బీజేపీ నాయకులు మద్దాల నరసింగరావు,ఎర్రవరపు ప్రసాద్,కాండ్రేగుల రామారావు,మద్దాల సత్తిబాబు,మద్దాల పారునాయుడు,యల్లపు గణేష్,మొల్లేటి రవి,మళ్ల ప్రకాష్,కొయిలాడ సత్యసింహాచలం,సూరిశెట్టి ప్రసాద్,మద్దాల మణికంఠ వీరాంజనేయ యూత్ సభ్యులు పాల్గొన్నారు. ..

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడిని ఖండించిన అఖిలపక్షాలు, ప్రజా సంఘాలు

విశాలాంధ్ర-చోడవరం : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడిని ఖండిస్తూ చోడవరం అంబేద్కర్ భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు అధ్యక్షతన అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలుతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన అనంతరం, ఆదివారం కార్మిక, కర్షక నేత ఏర్పాటు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా కావాలనే, వజ్రాన్ని వజ్రంతో కొయ్యాలని దళిత దేశ ప్రధాని న్యాయమూర్తి పై దళిత న్యాయవాద చే దాడి చేయించడం చాలా అన్యాయమని తెలిపారు. అదే విధంగా కులాలు, మతాలు మధ్యలో చిచ్చుపెట్టి ఘర్షణలకు దారి తీసే విధంగా చర్యలు చేపడుతున్నారని,... బిజెపి, ఆర్ఎస్ఎస్ లు కలిపి బడుగు, బలహీన వర్గాలు, ముస్లిం మైనార్టీల పైన దళితులపైన గిరిజనుల పైన బీసీ వర్గాల పైన దాడులను చేస్తున్నారు. "నియంత" పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత అధ్యాపకులు, యూనియన్ అధ్యక్షులు నడుపూరు దేవుడు మాట్లాడుతూ ... బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని తయారుచేసి, ప్రజలకు అందుబాటులో ఉంచి ప్రజల యొక్క హక్కులను కాపాడుకునే విధంగా రాసిన రాజ్యాంగాన్ని బిజెపి ఆర్ఎస్ఎస్ కలిపి రద్దు చేయాలని చూస్తున్నాయని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి సోమిరెడ్డి నాయుడు మాట్లాడుతూ దేశ ప్రధాని, న్యాయమూర్తి పై దాడి సరి కాదని, రాజ్యాంగం పైన దాడి చేస్తున్నారని అన్నారు. సిపిఐ ఎం.ఎల్.గౌరీ శంకర్ మాస్టర్ మాట్లాడుతూ భారతదేశం లోని సంపదను కొల్లగొట్టాలని ఆలోచిద్దాం గిరిజన ప్రాంతాలను నివసిస్తున్న దళితులు, గిరిజనులు, ఆదివాసుల పై దాడులు చేస్తున్నారని అదేవిధంగా మణిపూర్లో రెండు వర్గాల మధ్యలో తగాదాలు పెట్టి, మహిళలను నగ్నంగా భంగపరిచే కార్పొరేట్ సభ్యులకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. వైసిపి టౌన్ అధ్యక్షుడు పుల్లటి వెంకటేష్ మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని కించ పరిచే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఎఫ్. జిల్లా కార్యదర్శి ఫణీంద్ర. అడ్వకేట్ చందు. దళిత జిల్లా అధ్యక్షులు వరప్రసాద్ . సిపిఐ మండల కార్యదర్శి సోమాధుల దేవి. మహిళా కార్యకర్తలు సత్య. మాధవి సన్యాసమ్మ. పొట్నూరు అప్పలరాజు.శేఖర్. వైసిపి కార్యకర్త చవితిని బాబురావు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఈ. ఘాటీలు, వద్దాది చక్రవర్తి, ముత్యాలు కొండ, గురువులు, ఎస్. మత్స్యలింగం, ప్రజా సంఘాలు వారు పాల్గొన్నారు.

కూటమి పాలనలో మెడికల్ కాలేజీ ప్రైవేటికరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ

విశాలాంధ్ర -దేవరావల్లి: దేవరాపల్లి మండలంలో ఎం.అలమండ, ఎ.కొత్తపల్లి ముత్యాలమ్మపాలెం, మునిడివల్లి గ్రామాల్లో ఎం.అలమండ గ్రామ సర్పంచ్ దాడి జగన్నాధరావు, ఎం.అలమండ ఎమ్ పిటిసి పోతల వెంకటరావు, కె.ఏం.పాలెం గ్రామ సర్పంచ్ గంధం.రామకృష్ణ,మునిడిపల్లి గ్రామ సర్పంచ్ మతల.దేముడమ్మ ,మునిడిపల్లి ఎమ్ పిటిసి బొద్దు.లక్ష్మి ఆధ్వర్యంలో వారి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్టంలో ఉన్న కూటమి ప్రభుత్వం అన్యాయంగా 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసే కార్యక్రమాన్ని అడ్డుకొనే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంవంలో ప్రజలకు విషయం తెలియజేసి కోటి సంతకాలు సేకరణ కోరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం సభ్యులు బూడి ముత్యాల నాయుడు గారి నాయకత్వంలో ముఖ్య అతిధులుగా దేవరాపల్లి మండల జెడ్ పిటిసి కర్రి.సత్యం, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె.బాబు రావు వచ్చి ప్రజలు అందరితో రచ్చబండ సమావేశమై ప్రజలుకు కూటమి ప్రభుత్వ పరిపాలన వలన జరుగుతున్న ఇబ్బందులు, అన్యాయాలును వివరిస్తూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలును ప్రైవేట్ పరం కాకుండా ప్రజలు మద్దత్తుతో అడ్డుకొనుటకు వారి సంతకాలు సేకరించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ కు సమ ర్పించుటకు సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామాల్లో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.ప్రసాద్, పి.రమణ, వై. నరసింహ మూర్తి, వై.సాంబ శివరావు, ఎస్.అచ్చిబాబు, జి.వెంకట్రావు, బి.నారాయణ మూర్తి, బి.అప్పారావు, బి.గోవింద, ఆర్.మహేష్, పి. సత్యం కార్యకర్తలు,యువకులు, మహిళలు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి వాతావరణ సూచనలు

ముందస్తు జాగ్రత్తలపై అధికారులు అప్రమత్తం

విశాలాంధ్ర-చోడవరం : రానున్న మెంతా తుఫాన్, అధిక వర్షాలు, వాతావరణ ప్రతికూల పరిస్థితులు వలన వరి పంట వివిధ దశలలో ముంపునకు గురి అయినట్లైతే, నీటిని పూర్తిగా తీసివేయాలని చోడవరం వ్యవసాయ అధికారులు రైతాంగానికి సూచనలు జారీ చేశారు. నీటి ముంపునకు గురైన పొలాల్లో ఎకరానికి 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ను బూస్టర్ డోస్ గా వేసుకోవాలని, నీరు తీయలేని పక్షంలో పైరుపై 2 శాతం యూరి యా లేదా పొటా షియం నైట్రేట్ ను పిచికారీ చేస్తే పైరు త్వరగా పుంజుకుంటుందని తెలిపారు. ఈ వాతావరణం లో ఆశించే తెగుళ్ళ నివారణకు లీటరు నీటికి 1 గ్రా. కార్బెండిజిమ్ లేక 2 గ్రా కార్బెండిజిమ్ మరియు మాంకోజెబ్ కలిపి పిచికారీ చేయాలన్నారు.

మాజీ మంత్రి దృష్టికి బల్క్ డ్రగ్ పార్క్ మత్స్యకారుల సమస్య

విశాలాంధ్ర -పాయకరావుపేట: నక్కపల్లి మండలం, రాజయ్యపేటలో నిర్మించ తలపెట్టిన బల్క్ డ్రగ్ పార్క్ విషయాన్ని, అక్కడి మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యను, గత 40 రోజులుగా చేస్తున్న ఉద్యమాన్ని మత్స్యశాఖ మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు దృష్టికి తీసుకెళ్లినట్లు వైసిపి నాయకులు, మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాస్ తెలిపారు. మత్స్యకారులు చేస్తున్న ఉద్యమానికి తాను సంఘీభావం తెలియజేస్తానని చెప్పినట్లు తెలిపారు. బల్క్ డ్రగ్ విషయాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మాజీ మంత్రి తెలిపారని చోడిపిల్లి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో రాజయ్యపేట మత్స్యకారులు వై. నాగేష్, పి. నాగరాజు, వై. కోటయ్య, కె. వెంకటేష్, జె.అప్పలరాజు, బి. కాశి, డి.నానాజీ, సిహెచ్ కాశి, ఎం. రాము తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ ప్రైవేటికరణకు వ్యతిరేకంగా వైసీపీ ఆధ్వర్యంలో 28న నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-దేవరాపల్లి: రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు దేవరాపల్లి మండలంలో అన్ని గ్రామాల నుండి ఈ నెల 28న మంగళవారం ఉ10 గంటలకు మాడుగుల నియోజకవర్గంలో మండలం ప్రధాన కేంద్రం మెడికల్ కాలేజీలకు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం భాగంగా నియోజకవర్గం స్థాయి నిరసనలు ర్యాలీ కార్యక్రమం మాడుగులలో రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం సభ్యులు బూడి ముత్యాలనాయుడు అధ్వర్యంలో నిరసనలు ర్యాలీ కార్యక్రమం జరుగుతుందని దేవరాపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాలుగు మండల జెడ్ పిటిసి లు, ఎమ్ పి పి లు,సర్పంచ్ లు, ఎమ్ పి పిసి లు, రాష్ట్ర జిల్లా పార్టీలో వివిధ హెూదా కలిగిన పార్టీ నాయకులు,మండలం పార్టీ అధ్యక్షులు,జిల్లా అనుబంధ విభాగల అధ్యక్షులు,మండల అనుబంధ విభాగల అధ్యక్షులు, గ్రామ స్థాయి నాయుకులు అందరూ హాజరు అవ్వాలని తెలిపారు.

తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి ...

విశాలాంధ్ర-పాయకరావుపేట: తుఫాను కాకినాడ తీరం దాటుతున్న నేపద్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తుఫాను ప్రత్యేక అధికారి వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సముద్రంలో మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారుల నుండి మండలానికి సంబంధించిన పలు వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివి రమణ, తహసిల్దార్ మహేశ్వరరావు, ఎంపీడీవో విజయ లక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో డేవిడ్, ఏఈలు యు.ఎం.రావు, ఫణి వర్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీదేవి ఆలయ గర్భగుడి గోపురానికి రూ.50వేల విరాళం

విశాలాంధ్ర -వి.మాడుగుల: మాడుగుల శ్రీదేవి ఆలయంలో గర్భగుడి గోపురానికి మాడుగులకు చెందిన రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగి కోళ్ల నర్సింగరావు కుటుంబ సభ్యులు రూ.50వేలను ఆదివారం విరాళంగా ఆలయ కమిటీకి అందజేశారు. ఈ విరాళాన్ని అందించడంపై ఆలయ గౌరవ అధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు, ఆలయ అధ్యక్షులు ఎస్‌వీ.కొండలరావు హర్షం వ్యక్తం చేస్తూ విరాళాలు ఇచ్చి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ గర్భగుడి గోపుర నిర్మాణంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అనకాపల్లి 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.

O.S 109/2022

బిట్వీన్
పరిటి చంద్రశేఖర రావు............ వాది.
అండ్
కాండ్రేగుల పద్మావతి మరియొకరు....
ప్రతివాదులు.

దావాసమును
టు,
2వ ప్రతివాదికి,
కాండ్రేగుల జగదీశ్వరరావు తండ్రి లేటు వరాహ శంకర నాగేశ్వరరావు, హిందూ, వయసు సుమారు 42 సంవత్సరములు, గంగదేవి పేట గ్రామం, తోటాడ శివార, మునగపాక మండలం, అనకాపల్లి.

పై వాది గారు, ప్రతివాదులైన మీ నుండి ప్రోనోటు బాకీ మరియు వడ్డీ రాబెట్టు కొనుటకు మీపై పై కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావా యందు శ్రీ కోర్టు వారు పంపిన సమన్లు మీరు అందుకోనందున, పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **6-11-2025** వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం **10:30** నిమిషములకు మీరు స్వయంగ గాని లేక మీ తరఫున లాయర్ గారు గాని పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములను తెలుపుకొనవలెను. మీరు హాజరు కానీ ఎడల మీ పరోక్షమందు పై నెంబర్ దావ తీర్మానించబడును.

(కోర్టు వారి ఆర్డర్)
పి.ఎ నరసింహం.
వాది తరపు అడ్వకేట్
అనకాపల్లి.

విశాలాంధ్ర అనకాపల్లి
పేజి 2
ఆదివారం 26, అక్టోబర్ 2025

నిరసనకు అనుమతి ఇచ్చి సంఘీభావం తెలపకూడదా!

ప్రముఖ హైకోర్టు న్యాయవాది సుంకర

విశాలాంధ్ర-యస్.రాయవరం : నక్కపల్లి మండలం రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ కు వ్యతిరేకంగా చేస్తున్న నిరసన కార్యక్రమానికి అధికారులు అనుమతి ఇచ్చారని ఆయన ఎవరైనా సంఘీభావం తెలపడానికి వెళ్లే వారిని అడ్డుకుంటున్నారని హైకోర్టు న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ ప్రశ్నించారు. ఆదివారం ఎస్ .రాయవరం మండలం ధర్మవరం గ్రామంలో గత కొద్ది రోజులుగా హౌస్ అరెస్ట్ లోని ఉన్న సిపిఎం జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు ఎం. అప్పలరాజును ఆల్ ఇండియా లాయర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం కలిశారు . ఈ సందర్భంగా బల్క్ డ్రగ్ గురించి చేసిన పోరాటాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు నిరసన తెలిపే సమయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించడం తగదని సెక్షన్ 30 యాక్ట్ అమలు చేస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సెక్షన్ 30 అనేది ఎవరు ఎక్కడికి వెళ్ళకూడదని నిబంధన లేదని అటువంటి సంఘీభావం తెలిపే వ్యక్తులకు అడ్డు కునే అర్హత లేదన్నారు. మత్స్యకారులు చేస్తున్న ఉద్యమాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. రోజుల తరబడి హౌస్ అరెస్టు చేయడం కూడా చట్ట వ్యతిరేకమని ఉన్నత అధికారులు ఇటువంటి చర్యను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వెంకటేశ్వరరావు, సురేష్ కుమార్ ,చిట్టిబాబు, ఏవై. మణి, బి .తులసీదాస్, పూర్ణిమ, సంతోష్ కుమారి , సంతోష్ లక్ష్మి, జ్యోతి, భాస్కర చార్యులు, రమణారావు, అప్పల రెడ్డి ,సురేష్, కే. రాఘవేంద్ర ,సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

తుపానుపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-మునగపాక: బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫాన్ గా ఈనెల 27,28,29 భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని,స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు మండల ప్రజలకు తెలియజేస్తున్నామని జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, గ్రామ ఉప సర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు,జనసేన గ్రామశాఖ అధ్యక్షులు సూరిశెట్టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 3న జరిగే శ్రీసాంబమూర్తి శూలాల మహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

విశాలాంధ్ర-మునగపాక: మేజర్ పంచాయతీ మునగపాకలో నవంబర్ 3న జరిగే శ్రీ సాంబమూర్తి శూలాల మహెూత్సవానికి యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ కు ఆదివారం ఆహ్వాన పత్రిక కమిటీ సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో టెక్కలి పరుశురామ్,ఆడారి శ్రీకాంత్,సూరిశెట్టి అప్పలనాయుడు,కాండ్రేగుల పరదేశిరావు,ఆలయ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసరావు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైన్ షాపులు యజమానుల సంఘం ఎన్నిక

విశాలాంధ్ర-యస్.రాయవరం: జిల్లాలోని వైన్ షాపుల యజమానుల సంఘం ఎన్నిక జరిగింది .ఆదివారం అనకాపల్లిలో జరిగిన సమావేశంలో నూతన కమిటీకి గౌరవ అధ్యక్షులుగా కే. వేణుగోపాల్ ,అధ్యక్షులుగా కొణతాల వాసు, ఉపాధ్యక్షులుగా కచ్చర్లపాటి రవి వర్మ, కార్యదర్శిగా కమల్ కోయిలాడ, సంయుక్త కార్యదర్శిగా ఏజర్ల నవీన్ రాజు, కోనే వీర్రాజు ,భూపతి రాజు వర్మ, కోశాధికారిగా మద్దాల భీమేష్, చీఫ్ అడ్వైజర్ గా ఏవియన్ గోవిందరావు నియమితులయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... మద్యం సీసాల పై ఎమ్మార్పీపై 20 శాతం కమిషన్ ఇచ్చేలాగా ప్రభుత్వాన్ని ఒప్పించి సమస్యలు పరిష్కరించేలా చూస్తామని సంఘం తెలిపింది. వైన్ షాప్ లో నష్టాలు పై ప్రభుత్వము ఆలోచన చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో గుర్రం నానాజీ తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ పట్ల మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

సిఐ మురళీ

విశాలాంధ్ర-నక్కపల్లి : మొంథా తుఫాన్ పట్ల తీరప్రాంతాల్లో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, వేటకు వెళ్లకూడదని స్థానిక సిఐ మురళీ సూచించారు. ఈ మేరకు తీరప్రాంత గ్రామాలకు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ రానున్న మూడు రోజుల్లో మొంథా తుఫాన్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సన్నిబాబు తదితరులు ఉన్నారు.

సిఐ ని కలిసిన తేదాపా నాయకులు

విశాలాంధ్ర-నక్కపల్లి,: ఇక్కడ పనిచేస్తున్న సిఐ కుమారస్వామి వి.ఆర్. బదిలీ కావడంలో ఆయన స్థానంలో విశాఖపట్నం వి.ఆర్. నుండి బదిలీపై నక్కపల్లి పోలీసు స్టేషన్‌కు బాధ్యత చేపట్టిన జె.మురళీని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆద్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, మండల తేదపా అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, నక్కపల్లి పిఎసిఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, అడ్డూరి లోవరాజు, నరేష్, తదితరులు ఉన్నారు.

నాటు సారా బెల్లం పులుపు ధ్వంసం

విశాలాంధ్ర-నాతవరం : నాతవరం మండలం పిడిమకొండ రిజర్వు ఫారెస్ట్ లో అక్రమంగా నాటు సారా తయారు చేస్తున్నారని సమాచారం పై నాతవరం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా తయారు చేయుటకు ఉంచిన 400 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ తారకేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో నాటు సార విక్రయించిన, తయారుచేసిన కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కొక్కిరాపల్లి కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ ఆధ్వర్యంలో హ్యాపీసండే

వినూత్న కార్యక్రమాలు..!

విశాలాంధ్ర-యలమంచిలి రూరల్ : అనకాపల్లి జిల్లా యలమంచిలి, జిల్లా మెజిస్ట్రేట్ మరియు కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ ఈ వార్డు కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం హ్యాపీ సండే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంగా ఈ రోజు 23 వ వార్డు కొక్కిరపల్లి గ్రామంలో శ్రీ సరస్వతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పక్కనున్న ఆటస్థలంలో గ్రామములో ఉన్న విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సాహిస్తూ, వారిలోని ప్రతిభను వెలికితీయడం కొరకు ఆటలు, పాటలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమమునకు ముఖ్యాతిధులుగా విచ్చేసిన మున్సిపల్ ఛైర్పర్సన్ పిళ్ళా రమాకుమారి, మండలం మేజిస్ట్రేట్ %ఽ% తహసీల్దార్ కె. వరహాలు రావు, మరియు గ్రామ పెద్దలు చేతుల మీదుగా ప్రతి ఆదివారం గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న గ్రామ జ్యోతి యువతను ప్రోత్సాహిస్తూ పుస్తకాలు, పెన్నులు మరియు హ్యాపీ సండే విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమములో పట్టణ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ మూర్తి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు శ్రేయస్సు కొరకు వివిధ విభాగలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు గ్రామ జ్యోతి యువతీ యువకులు మరియు కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, చిన్నారులు జిల్లా మెజిస్ట్రేట్ మరియు కలెక్టర్ ఆదేశాల మేరకు గౌరవ మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం హ్యాపీ సండే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంగా ఈ రోజు యలమంచిలి 23 వ వార్డు కొక్కిరపల్లి లోశ్రీ సరస్వతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పక్కనున్న ఆటస్థలంలో గ్రామములో ఉన్న విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సాహిస్తూ, వారిలోని ప్రతిభను వెలికితీయడం కొరకు ఆటలు, పాటలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమమునకు ముఖ్యాతిధులుగా విచ్చేసిన యలమంచిలి మున్సిపల్ ఛైర్పర్సన్ పిళ్ళా రమాకుమారి, మండలం మేజిస్ట్రేట్ & తహసీల్దార్ కె. వరహాలు రావు మరియు గ్రామ పెద్దలు చేతుల మీదుగా ప్రతి ఆదివారం గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న గ్రామ జ్యోతి యువతను ప్రోత్సాహిస్తూ పుస్తకాలు, పెన్నులు మరియు హ్యాపీ సండే విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమములో పట్టణ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ మూర్తి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు శ్రేయస్సు కొరకు వివిధ విభాగలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు గ్రామ జ్యోతి యువతీ యువకులు మరియు చిన్నారులు అధిక సంఖ్యలలో పాల్గొన్నారు.. సంఖ్యలలో పాల్గొన్నారు. ..

గోవాడ సుగర్స్ రైతులు, కార్మికులను నట్టేట ముంచిన కూటమి

- క్రషింగ్ పై చేతులెత్తేసిన పాలకులు
- ఫ్యాక్టరీని అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారు
- గోవాడ సుగర్స్ పరిరక్షణకు కార్యాచరణ
- మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర-చోడవరం: సహకార రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నడుస్తున్న ది.చోడవరం కో ఆపరేటివ్ (గోవాడ) సుగర్స్ ను అగ్రప్రధాన నడుపుతామంటూ రైతాంగాన్ని, కార్మికులను నమ్మించిన కూటమి ప్రభుత్వం నట్టేట ముంచిందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి గుడివాడ మాట్లాడుతూ ఈ ఏడాది చెరకు గానుగాట జరపలేమంటూ చేతులెత్తేసిన కూటమి ప్రభుత్వం కర్షకులు, కార్మికుల బకాయిలపై స్పష్టత ఇవ్వలేదన్నారు. సుమారు 60 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన గోవాడ చక్కెర కర్మాగారాన్ని అగ్రగామిగా నిలిపిన చెరకు రైతు బతుకు.. నేడు అధికారులు, పాలకుల దుశ్చర్యలతో చేదెక్కిందన్నారు. కర్షకులు, కార్మికులకు సుమారు 35 కోట్లు రూపాయలు బకాయిలు తక్షణమే చెల్లించాలన్నారు. చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో గోవాడ సుగర్స్ పరిధిలో లక్షలాది కార్మిక, కర్షక కుటుంబాలను కూటమి సర్కార్ మోసం చేసిందన్నారు. బకాయిలు చెల్లించని కూటమి పాలకులు చర్యలతో చెరుకు రైతులు, కార్మికుల బతుకులు మరింత భారం అయ్యయని ఆవేదన చెందుతున్నారు. అనకాపల్లి ఎంపీ, జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, మాడుగుల, చోడవరం ఎమ్మెల్యేలు కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, బండారు లు షుగర్ ఫ్యాక్టరీకు పూర్వవైభవం తీసుకువచ్చి లాభాల బాట తీసుకొస్తామని, హామీలు ఇచ్చి, నేడు గోవాడ సుగర్స్ ను మరింత అధోగతి పాలు చేసారన్నారు. గోవాడ సుగర్స్ పరిరక్షణకు ఆఖ అఖిలపక్ష నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. 2019-24 లో తమ ప్రభుత్వ హయాంలో గోవాడ సుగర్స్ కార్మికులు, కర్షకులను ఆదుకునేందుకు రూ. 89 కోట్లు గ్రాంట్ గా చెల్లించినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలన పై ఒంటెద్దు పోకడలా వుందన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రస్తుతం జరుగుతున్న పి.పి.పి మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా రాష్ట్రంలో ప్రతి చోట శాంతియుతంగా ర్యాలీ నిర్వహించి, సంబంధిత అధికారులకు .... జరుగుతున్న అన్యాయాలపై, ప్రస్తుత వాతావరణ ప్రతికూలతల దృష్ట్యా వినతిపత్రాన్ని ఈ నెల 28న అందజేసేందుకు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ గాడి కాశమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏడువాక సత్యారావు, సీనియర్ నాయకులు వెంపలి ఆనంద్, పినబోయిన అప్పారావు యదవ్, వైఎస్ఆర్సిపి టౌన్ అధ్యక్షులు దేవరపల్లి వీర వెంకట సత్యనారాయణ (సత్య), జిల్లా యూత్ ప్రెసిడెంట్ పుల్లేటి వెంకటేష్, మండల యూత్ ప్రెసిడెంట్ పల్లా ధనాజీ, పల్లా నర్సింగరావు, బొడ్డేటి సూర్యనారాయణ, టౌన్ యూత్ ప్రెసిడెంట్ గూనూరు రాజు, మాజీ శివాలయం చైర్మన్ సత్యనారాయణ గునూరు, జంగం కార్పొరేషన్ డైరెక్టర్ అత్తిలి జగన్, బొడ్డు శ్రీరామమూర్తి, చిటికెల నాగేష్ వార్డ్ నెంబర్, దండిన వెంకట్రావు గారు మాజీ కోపరేటివ్ సొసైటీ చైర్మన్, వర్షుల ప్రకాష్ రావు, అన్నపూర్ణ, వైఎస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు అల్లాడ భవాని, బొగ్గు శ్యామలమ్మ, బొగ్గు చందు, సూర్య ప్రకాష్ ఎస్ పేట, కోటి వార్డు, సిహెచ్ బాబురావు, బొంతు రామకృష్ణ, అప్పారావు, నరసింహమూర్తి, ఓరుగంటి నెహ్రూ, గూనూరు రామచంద్ర నాయుడు, మూడెడ్ల శంకర్రావు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భరిణికాన రాజేష్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని ప్రముఖ పారిశ్రామిక వేత్త, జయరాం పౌల్ట్రీస్ అధినేత, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు బర్నికాన సాయినాథరావు కుమారుడు బర్నికాన రాజేష్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, పెందుర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గండి బాబ్జి,స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు, విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనందకుమార్,బర్నికాన రామారావు పాల్గొని రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బర్నికాన రాజేష్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం,ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. అలాగే సుమారు 1000 మంది వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే 50 మంది విద్యార్థులకు సుమారు 8 లక్షల రూపాయలు స్కాలర్ షిప్ లు అందజేశారు. బర్నికాన స్వగృహం ప్రాంగణంలో బర్నికాన రాజేష్ స్మృతి వనం ప్రారంభించారు. ఈ సందర్భంగా భర్నికాన రాజేష్ కు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు,జడ్పిటిసిలు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గండి ముత్యాల నాయుడు, పి ఎ సి ఎస్ చైర్మన్ గండి దేముడు, ఎంపీపీ బోకం సూర్య కుమారిరాము నాయుడు, గండి రవికుమార్, బొండా సత్యారావు,విశాఖ డైరీ డైరెక్టర్ శరగడం శంకరరావు, కరణం రామానాయుడు, సర్పంచ్ మామిడి శంకర్రావు,పడాల వెంకటరమణ,గవర అప్పారావు, గవర సత్యనారాయణ, రేసుపూడి రమణ, పల్లా తాతారావు కోరాడ శ్రీను,పలువురు సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా హెక్టోరు న్యాయవాదులు

విశాలాంధ్ర-నక్కపల్లి : గత 43 రోజులుగా రాజయ్యపేట గ్రామంలో బ్రల్క్ డ్రగ్స్ పార్కుకు వ్యతిరేకంగా మత్స్యకారులు శాంతియుత నిరాహారదీక్ష చేపడుతున్నారు. ఈ మేరకు ఆదివారం హైకోర్టు న్యాయవాదుల బృందం రాజయ్యపేట గ్రామంలో పర్యటించారు. హైకోర్టు న్యాయవాదులతో పాటు వైకాపా నాయకులు వీసం రామకృష్ణ, శీరం నరసింహమూర్తి మత్స్యకారులు చేపడుతున్న నిరసనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాజయ్యపేట గ్రామంలో బ్రల్క్ డ్రగ్స్ పార్కు వ్యతిరేకంగా 43 రోజులుగా మత్స్యకారులు నిరసన చేపడుతున్నారని, కాని ప్రభుత్వం మత్స్యకారులు చేపడుతున్న నిరసన పట్టించుకోవడం లేదని, వారి ఉద్యమాన్ని పోలీసులతో అణిచివేయాలని చూస్తున్నారని, మత్స్యకారులు చేపడుతున్న నిరసన మద్దతు తెలివిన వారిని వారాల పాటు గృహనిర్బంధం చేస్తున్నారని, రాజయ్యపేట గ్రామానికి వెళ్లాలంటే 3 చెక్‌పోస్టులు దాటుకొని పోలీసులు ఆధార్ కార్డు పరిశీలించి గ్రామంలోకి వెళ్లే పరిస్థితి ఏర్పండిదని, విజయవాడ ఇప్పటికి సెక్షన్ 30 అమల్లో ఉంటుందన్నారు. మన రాష్ట్రంలో ఒక గ్రామం నుండి వేరే గ్రామానికి హక్కు ప్రతి ఒక్కరికి ఉందని, 30 సెక్షన్ ఉన్నంతమాత్రన ఇతర గ్రామస్తులు ఈ గ్రామానికి రాకూడదనే అధికారం పోలీసులకు ఎవరూ ఇచ్చారన్నారు. చట్టా ప్రకారం అమలు తీసుకొని శిభిరంలో మత్స్యకారులు ఉద్యమం చేపడుతున్నారని, ఈ ప్రాంతంలో హెట్రో డ్రగ్స్ పరిశ్రమ వల్ల ఇప్పటికే అనారోగ్య బారిన పడుతున్నామని, క్యాన్సర్ వంటి రోగులతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వేట సమయంలో మత్స్య సంపద లేక గంగపుత్రులు నానా ఇబ్బందులు పడుతున్నారని, న్యాయవాదుల తరపున బ్రల్క్ డ్రగ్స్ వ్యతిరేకంగా మత్స్యకారులు చేపడుతున్న పోరాటానికి వారికి అండగా ఉంటామని అన్ని విధాలగా న్యాయ సలహాలు సూచనలు ఇస్తామన్నారు. అనంతరం మత్స్యకారులు హైకోర్టు న్యాయవాదులకు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు, జెడ్‌పిటిపి గోసల కాసులమ్మ, మైలపల్లి మహేష్, తదితరులు ఉన్నారు.